Andhra Prabha March23, 2012, Warangal Edition
(Telugu News Magazine)

శుక్రవారం 23, మార్చి 2012 ఆంధ్రప్రభ

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో.

# పదో తరగతి పరీక్షల శిక్షణ ముగింపు



ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ రవీందర్‌రావు

**తొర్రూరు టౌన్, మార్చి 22 (కెఎన్ఎన్)**

తొర్రూరు పట్టణంలోని నితీన్ ఫౌండేషన్ ఆవరణలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 38 రోజులుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు పరీ క్షల అవగాహన కోసం ఏర్పర్చిన శిక్షణ తరగతులు గురువారం నాడు ముగిశాయి. ఈ ముగింపు సమావేశానికి వందెమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కళ్ల పల్లి రవీందర్ రావు అధ్యక్షత వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థుల్లో ప్రతిభ దాగి ఉంటుందనీ, వారికి సరైన లేవిద్యార్థులు పాఠశాల స్థాయిలోనే అణగదొక్కబడుతున్నారనీ, ప్రైవేటు విద్యార్థులకు పోటీగా చదువులేక పోతున్నారనీ ఆవేధన వ్యక్తం చేశారు. విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా సరిగా లేక చదువుకునే పరిస్థితుల్లో ఉన్నారనీ, ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారనీ, ప్రస్తుత విద్యావ్యవస్థలో గ్రామాల్లో ఉన్న బడిని బ్రతికించు కోవాల్సిన పరిస్థితి నెలకొందనీ, ప్రభుత్వానికి పన్నులు చెల్లించేవి మధ్యతరగతి కుటుంబాల నుండే వస్తున్నాయనీ, విద్యావిషయానికి వచ్చే సరికే ఉన్నత కుటుంబాల్లోని విద్యార్థులు వాటిని అనుభవిస్తున్నారనీ చెప్తు కార్పోరేట్ స్థాయిలో చదివే విద్యార్థులంతా ఉన్నత కుటుంబాలకు చెందిన వారేననీ తద్వారా ఉన్నత విద్యలో వారే ఉంటున్నారన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామనీ, ఒక డాక్టర్ 26 లక్షలు, ఒక ఐఐటీ రూ.68 లక్షలు ఒక్కొక్క విద్యార్థిపై ప్రభుత్వం ఖర్చుచెస్తుందనీ, పేదల పన్నులతో పెద్దల పిల్లలు చదువుతున్నారనీ, స్వాతంత్ర్య వచ్చి 64 సంవత్సరాలు గడిచినప్పటికీ అట్టడుగుస్థాయి పిల్లలు అదే స్థాయిలోనే ఉన్నారనీ, అందరికీ సమాన స్థాయిలో విద్య అందుబాటులోకి రావాలన్నారు. ఇప్పటికీ గ్రామీణ స్థాయిలో పదో తరగతి విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ అంటే తెలియుని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేధన చెందాడు. జిల్లా వ్యాప్తంగా 14 శిబిరాలు నిర్వహిస్తున్నామనీ, అందులో 1800 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారనీ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా గతంలో పదోతరగతి ఫలితాల్లో 21 స్థానంలో ఉండగా శిక్షణ శిబిరాలు నిర్వహించిన తర్వాత ఏడో స్థానానికి చేరిందన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందిన విద్యార్థుల్లో 14 మంది మెడికల్ సీట్లను, 200 మంది బాసర ట్రిపుల్ ఐటీలోనూ, 168 మంది నేరుగా బీటెక్‌లో సీట్లు పొందినారనీ గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఈ శిబిరాలను ఇంకా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో స్ఫూర్తి థియేటర్ హైదరాబాద్‌వారు ప్రదర్శించిన నన్ను చదివించండి అనే అంశంపై ప్రదర్శించిన తోలుబొమ్మలాట విద్యార్థులను, తల్లిదండ్రులను ఎంతో ఆలోచింప చేసింది. ఈ కార్యక్రమంలో లీలాలక్ష్మారెడ్డి, జిల్లా కామన్ ఎగ్జామ్ బోర్డు సెక్రెటరీ మొగులయ్య, జీవీకే ఫౌండేషన్ సైంటిస్ట్ రవీందర్‌రెడ్డి, ఎల్ విద్యార్థులు, శిక్షణ తరగతుల కో-ఆర్డినేటర్ బుధారపు శ్రీనివాస్, రమేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నారాయణ, స్వామి, యాదగిరి, రమేష్, భగత్‌సింగ్ సేవా సమితి వారు పాల్గొన్నారు.




తోలుబొమ్మలాట ప్రదర్శన